

# ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

## వరంగల్

మంగళవారం 15-07-2025 పేజీలు : 5


వరంగల్ జూలై 14: మత్స్యకారుల ఉపాధి అవకాశాలు మెరుగుపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణీకి శ్రీకారం చుట్టింది. దీంతో కొన్నేళ్లుగా ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తూ వచ్చింది. కానీ ఈ ఏడాది ఉచిత చేప పిల్లల పంపిణీపై ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో మత్స్యకారులు ఆందోళనకు గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలో మత్స్య కార్మిక సంఘాలు 72 ఉన్నాయి. ఇందులో 2,900 మంది సభ్యులు ఉన్నారు. జిల్లాలో చేపపిల్లలను పంపిణీ చేసేందుకు అనుకూలంగా 280 చెరువులు, ప్రాజెక్టులు ఉన్నాయి. ఏప్రిల్, మే నెలలోనే టెండర్లు పూర్తి చేసి వర్షాలు కురియగానే ఆగస్టు మొదటి వారంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాల్సి ఉంది. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో జిల్లా అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఈ ఏడాది ఎలాంటి హడావుడి కనిపించడం లేదు.

5 లో..



# చెరువులోకి చేప చేరేనా?

- వర్షాకాలం ప్రారంభమైనా మొదలు కాని టెండరు ప్రక్రియ - ఉపాధిపై ప్రభావం పడుతుందని మత్స్యకారుల ఆందోళన - జిల్లాలో 72 మత్స్యకార సంఘాలు

## ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి



4 లో..

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాం

- రైతుల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటా...
- గత ఏడు ఏండ్లుగా పాలకవర్గం లేక ఇబ్బందులు ఎదుర్కొన్న మార్కెట్ కమిటి
- రైతులకు సేవలు అందించడమే పాలకవర్గ ముఖ్య లక్ష్యం...
- లైసెన్స్ లేని పత్తి కొనుగలుదార్లను నివారిస్తాం
- ములుగు మార్కెట్ కమిటి నూతన చైర్మన్ రేగ కళ్యాణి

3 లో..



## ఏవివి పాఠశాల విద్యార్థులకు స్కూల్ షూస్ సాక్స్ పంపిణీ




**వరంగల్ సిటీ, జూలై 14 (ప్రజాజ్యోతి):** నగరంలోని ఏవివి ఉన్నత పాఠశాల విద్యార్థులకు మట్టెవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపి, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, శ్రీరాం లు సోమవారం స్కూల్ షూస్ సాక్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఏ ఆటంకం లేకుండా విద్యలో రాణించాలని, విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఏకైక మార్గంగా శ్రద్ధతో విద్యను అభ్యసించాలని అన్నారు. చెడు అలవాట్లకు గురికాకుండా తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చి భవిష్యత్తును చక్కటి మార్గాలు వేసుకునేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి, విద్యాసంస్థల కార్యదర్శి డా. చందా విజయ్ కుమార్, చందా శ్రీకాంత్, పులుగం సదానందం, ఉపాధ్యాయ, బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోర్టుపేషికి హాజరుకాని నిందితుడికి రిమాండ్

**మరిపెడ,జూలై14(ప్రజాజ్యోతి):** కోర్టు వాయిదాలకు హాజరు కాని నిందితుడికి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు కోర్టు సోమవారం రిమాండ్ విధించింది. ఇటీవల మరిపెడ పోలీసు స్టేషన్లో ఓ కేసులో నిందితుడుగా ఉన్న మరిపెడ మండలం వాల్య తండాకు చెందిన తేజావత్ వీరన్న కోర్టు పేషిలకు హాజరు కాకపోవడంతో కోర్టు నుంచి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. ఈ మేరకు మరిపెడ పోలీసులు తేజావత్ వీరన్న ను తొర్రూర్ కోర్టులో జడ్జి ఎదుట హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ తెలిపారు.

## ఘనంగా శేర్ల అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు

**- ఎంజీఎంలో రోగులకు, అటెండెంట్స్ కు, పేదలకు ఉచితంగా భోజనం పంపిణీ చేసిన అనిల్ కుమార్**



**వరంగల్ సిటీ, జూలై14 (ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన సామాజికవేత్త, న్యాయవాది, లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్, లయన్ శేర్ల అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నగరంలోని ఎంజీఎం హాస్పిటల్ లోని రోగులకు, అటెండెన్స్ కు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు భోజనం అందించడం ఆనందంగా ఉందన్నారు. సమాజానికి ఎంతో కొంత సహాయం చేయాలనే దృక్పథంతో ఉన్నానని, అలాగే ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుంటానని పేర్కొన్నారు. ఎవరైనా వయోవృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే తనను సంప్రదించాలని కోరారు. దాదాపు 150 మందికి ఎంజీఎం తో పాటు వివిధ ప్రాంతాలలో ఉండే బీద పిల్లలకు ఆహార పాకెట్లను అందచేశారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్ పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బాల్య మిత్ర బృందం, రంగశాయిపేటలోని రిటైర్డ్ ఉద్యోగులు, వాకర్స్ సొసైటీ సభ్యులు, దామెర చెరువు స్విమ్మింగ్ అసోసియేషన్ సభ్యులు, వరంగల్ జిల్లా లయన్స్ క్లబ్ బాధ్యులు, జిల్లా యోగాసోసియేషన్ సభ్యులు, బీజెపి నాయకులు ఇంకా అనేక వర్గాలకు చెందిన ప్రజలు అనిల్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అనిల్ కుమార్ మాతృమూర్తి శేర్ల బుచ్చమ్మ, వారి సతీమణి శేర్ల రజని, కుమారులు అద్విక్ పటేల్, వర్ధన్ పటేల్, సోదరి సువర్ణత తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని మెడికల్ షాపులకు నోటీసులు

**మరిపెడ,జూలై14(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపల్ కేంద్రంలో ప్రభుత్వ, వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలు పాటించని పలు మెడికల్ షాపులకు మహబూబాబాద్ డ్రగ్ ఇన్ స్పెక్టర్ సస్పెన్షన్ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గతంలో మండల కేంద్రంలో నోటీసులు ఇచ్చిన పలు షాపుల్లో సోమవారం డ్రగ్ ఇన్ స్పెక్టర్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ టూ జడ్ మెడికల్ షాపులో డ్రగ్ రూల్స్ కు




సంబంధించి పలు నియమాలు పాటించలేదని సదరు షాపు నిర్వాహకుడు మూడు శ్రీకుమార్ కు పరిమిత సమయంతో కూడిన సస్పెన్షన్ ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలుస్తోంది. అదే విధంగా మండల కేంద్రంలోని మరో నాలుగు షాపులకు కూడా నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. కాగా తనిఖీలకు వచ్చిన అధికారిని వివరణ కోరగా ఎలాంటి స్పందన లేకపోవటం గమనార్హం.

## అన్ని గ్రామ పంచాయితీలకు అధిక సంఖ్యలో నిధులు సమకూర్చుతున్నది కేంద్ర ప్రభుత్వమే

**రాణా ప్రతాప్ రెడ్డి**

**చెన్నారావుపేట జూలై14( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో మండల ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో పాపయ్యపేట గ్రామం మరియు అమృతండా వాసులు కోరే మల్లేశం,మెర్గు స్వామి,మెర్గు రాములు,మెర్గు నవీన్,లావుడ్యా రమేష్,తేజావత్ సురేష్,బోడ కృష్ణ,బోడ లక్ష్మణ్,బోడ సాగర్,బోడ వెంకన్న,బోడ శ్రీను మరియు తదితరులకు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా లిరాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఈనాడు పల్లెలు ఈ మాత్రం పరిశుభ్రంగా ఉండాడానికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణం రేషన్ బియ్యం అయినా,రైతులకు అతి తక్కువ ధరకు యూరియా బస్తా దొరకడంలోనైనా,రైతులకు పెట్టుబడికి డబ్బులు ఇవ్వడంలోనైనా,గ్రామాలలో శ్మశానా వాటికలు నిర్మించడంలోనైనా,పల్లె ప్రకృతివనం,డంపింగ్ యార్డులు,సీసీ రోడ్ల నిర్మాణం,వీది లైట్ల ఏర్పాటైన పి ఎం జి ఎస్ వై, ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల ద్వారా అనేక రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులను చేపట్టింది,ఇంకా మరెన్నో అభివృద్ధి పనులకు కేంద్ర



ప్రభుత్వామే నిధులు మంజూరు చేస్తుందని ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దామరపల్లి శేఖర్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ ,సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య , బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు ,మండల ప్రధాన కార్యదర్శి మురహరి విజయ్ ,మండల కార్యదర్శి కొండ్లే లక్ష్మీ నారాయణ ,బూత్ అధ్యక్షులు మారాటి ఉప్పలయ్య మెర్గు యాకయ్య ,కోటగిరి నారాయణ ,సర్దార్ లాల్,పాల్తీయ శశీందర్,కాటి హరీష్,పడిదం హరికృష్ణ,సంతోష్,వెంకన్న,నరేష్,శ్రీనాథ్ ,భీంసింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# మల్లన్న ఆఫీస్ పై దాడి హేయమైన చర్య

**- ఖండించిన వాడ బలిజ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు**

**వెంకటాపురం జూలై 14 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మీద,ఆయన క్యు న్యూస్ ఆఫీస్ పై జరిగిన దాడిని సోమవారం తీవ్రంగా ఖండించిన వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్రా దామోదర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో బీసీ నినాదంతో




గానీ దౌర్జన్యంగా దాడులు చేయడం సరి కాదని పేర్కొన్నారు.రాష్ట్రంలో బీసీలు ఐక్యమవుతుంటే చూడలేని కొంతమంది నాయకులు రెచ్చగొట్టే ధోరణి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో బీసీలపై ఎక్కడ ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముందుకు వచ్చి అందరిని ఒక తాటిపైకి తేవడానికి పోరాడుతున్న నాయకుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అని అన్నారు.ఏదైనా సమస్య ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అన్నారు.మళ్లీ ఇలాంటి ఘటనలు జరిగితే తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ ఏకమై ఐక్యంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# షెడ్యూల్డ్ ప్రాంతాల సమస్యలు పరిష్కరించాలి

**వెంకటాపురం,జూలై 14 (ప్రజాజ్యోతి) :** ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ దివాకర టి. ఎస్ కు షెడ్యూల్ ప్రాంతాల సమస్యలు పరిష్కరించాలని ఏఎస్పి జిల్లా నాయకులు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్




ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ..ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల పరిపాలనకు వర్తింపజేశాయని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాలలో అభివృద్ధి,శాంతి భద్రతల నిబంధనలు రూపొందించడానికి రాష్ట్ర గవర్నర్ కు అధికారం ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి జీవన విధానాన్ని సంస్కృతి,సాంప్రదాయాలు విచ్ఛిన్నం చేస్తూ ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేస్తూ జీవన మరణ పోరాటంలోనికి నెట్టివేసిందని అన్నారు. ఆదివాసి చట్టాలను కాపడతామని చెబుతూనే ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు హక్కులు కల్పించడానికి ఈ తెలంగాణ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపురం మండల ఏజెన్సీ ప్రాంతాలు ముత్తారం,శాంతినగర్,కలిపాక,కల్వర్టు,రోడ్డు సమస్యలను పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ గారికి విన్నవించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,మంగపేట మండల అధ్యక్షులు కుర్సం శివశంకర్,సోడి గోపి,బాడిశ కన్నయ్య,కుర్సం ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# డి ఎస్ ఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్ల జిల్లా సంక్షేమ సంఘం

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (జూలై 14):** జిల్లా డి ఎస్ఓ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్ ను రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల జిల్లాసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎల్ల స్వామి గౌడ్,నిమ్మల భద్రయ్యలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డ్ హోల్డర్లకు సకాలంలో సక్రమంగా బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం చేపట్టినటువంటి సన్న బియ్యం పేదలకు అందేలా డీలర్లే బాధ్యత వహించాలని డి ఎస్ ఓ రేషన్ డీలర్లకు సూచించారు. డీలర్ల సమస్యల గురించి అధ్యక్షులు డి ఎస్ ఓ కు వివరించారు. రేషన్ డీలర్లకు నెలకు ప్రభుత్వం కనీసం 30 వేల రూపాయలను గౌరవ వేతనంగా ఇవ్వాలని, రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి మాకు వచ్చే బియ్యం బస్తాల లెక్క కాకుండా తూకం వేసి పంపించాలని బస్తాల లెక్క వేయడం వల్ల ఒక్కొక్క బస్తాకు రెండు కిలోల నుండి మూడు కిలోల వరకు తరుగు రావడం వల్ల 100 క్వింటాల అలాట్మెంట్ ఉన్న రేషన్ డీలరు



రెండు క్వింటాల నుండి మూడు క్వింటాళ్ల వరకు బియ్యం తరుగు రావడం వల్ల అనేక ఇబ్బందుల ఎదురుకుంటున్నట్లు దిగుమతి హమాలి ఖర్చులను ప్రభుత్వమే భరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిటిసిఎస్ సురేందర్ రెడ్డి, రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుధమల్ల బాలకిషన్, కొత్తపల్లి పద్మావతి సహాయ కార్యదర్శి బొచ్చు లక్ష్మీ ప్రభాకర్ జిల్లా కోశాధికారి గడ్డం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్‌లో కివి పబ్లిక్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**వరంగల్ సిటీ, జూలై 14(ప్రజాజ్యోతి):** వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని కివీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వాకో కిక్ బాక్సింగ్ లో బంగారు మరియు వెండి పతకాలు సాధించారు. మహబూబ్ నగర్ జిల్లాలో వాకో కిక్ బాక్సింగ్ వారు రాష్ట్ర స్థాయి వాకో కిక్ బాక్సింగ్ (కాడిట్స్ మరియు జూనియర్స్) చాంపియన్ షిప్ 2025 పోటీలను నిర్వహించడం జరిగింది. 25 జిల్లాల నుండి 800 విద్యార్థిని విద్యార్థులు హాజరు అయ్యారు. ఇందులో వరంగల్ జిల్లా కరిమాబాద్ లోని కివి పబ్లిక్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు




పాయింట్ ఫైట్ మరియు కటాస్ విభాగంలో బంగారు, వెండి పథకాలు సాదించడం జరిగినది. పథకాలు సాధించిన వారిలో యస్ సాత్విక్ బంగారు పథకం,జే లలిత్ వెండి పథకం సాదించారు. పథకాలు సాధించిన విద్యార్థులను కివి పబ్లిక్ హైస్కూల్, ప్రిన్సిపల్ దాసి సతిష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, కిక్ బాక్సింగ్ కోచ్ లు బండారి సంతోష్, యూ రణదీప్, జి.వైష్ణవి లు అభినందిచారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాం

- రైతుల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటా...
- గత ఏడు ఏండ్లుగా పాలకవర్గం లేక ఇబ్బందులు ఎదుర్కొన్న మార్కెట్ కమిటి
- రైతులకు సేవలు అందించడమే పాలకవర్గ ముఖ్య లక్ష్యం...
- లైసెన్స్ లేని పత్తి కొనుగలుదార్లను నివారిస్తాం
- ప్రభుత్వమే నేరుగా రైతులు దగ్గర కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకుంటాం..
- ములుగు మార్కెట్ కమిటి నూతన చైర్మన్ రేగ కళ్యాణి



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటి కార్యాలయంలో మార్కెట్ కమిటి కార్యదర్శి సోనియా ఆధ్వర్యంలో సోమవారం మొదటి పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నూతన మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ములుగు మార్కెట్ ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పాలక వర్గం ముందుకు సాగుతుందన్నారు. గత ఏడు ఏండ్ల నుండి మార్కెట్ కమిటి పాలకవర్గం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుందని, మార్కెట్ కమిటి సమస్యలపై దృష్టి సారించి మార్కెట్ అభివృద్ధికి బాటలు వేస్తామని అన్నారు. అలాగే రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గతంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. అలాగే లైసెన్స్ లేని పత్తి కొనుగోలు దారుల అక్రమాలను నివారించి, రైతుల దగ్గర నుండి ప్రభుత్వమే పత్తిని కొనుగోలుచేసేవిధంగ కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటి పాలకవర్గ సభ్యులు,వైస్ చైర్మన్ సేద సారంగం,గోవిందరావుపేట మండల సహకార సంఘ అధ్యక్షుడు పన్నాల ఎల్లా రెడ్డి,రసపుత్ సీతారాం నాయక్,కొమరం బాలయ్య, లక్కీ వెంకన్న,ముక్తి రామ స్వామి,చర్ప పగడయ్య, పాలకుర్తి సమ్మయ్య,అర్రెం వెంకన్న,ఆలోత్ దేవ్ సింగ్, పెద్ది రాజ్ కుమార్,పోరిక ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్ నగర్ జిల్లాలో వాకో కిక్ బాక్సింగ్ వారు రాష్ట్ర స్థాయి వాకో కిక్ బాక్సింగ్ (కాడిట్స్ మరియు జూనియర్స్) చాంపియన్ షిప్ 2025 పోటీలను నిర్వహించడం జరిగింది. 25 జిల్లాల నుండి 800 విద్యార్థిని విద్యార్థులు హాజరు అయ్యారు. ఇందులో వరంగల్ జిల్లా కరిమాబాద్ లోని కివి పబ్లిక్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు పాయింట్ ఫైట్ మరియు కటాస్ విభాగంలో బంగారు, వెండి పథకాలు సాదించడం జరిగినది. పథకాలు సాధించిన వారిలో యస్ సాత్విక్ బంగారు పథకం,జే లలిత్ వెండి పథకం సాదించారు. పథకాలు సాధించిన విద్యార్థులను కివి పబ్లిక్ హైస్కూల్, ప్రిన్సిపల్ దాసి సతిష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, కిక్ బాక్సింగ్ కోచ్ లు బండారి సంతోష్, యూ రణదీప్, జి.వైష్ణవి లు అభినందిచారు.

## పాలకులు మారినా మారని రైతుల కష్టాలు

**రాణా ప్రతాప్ రెడ్డి**

**చెన్నారావుపేట జూలై14( ప్రజా జ్యోతి):**చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామా పర్యటనకు వెళ్లిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ని ఆ గ్రామ రైతులు కలిసి వారికి ప్రతి సంవత్సరం ఎదురయ్యే అతి పెద్ద సమస్య గురించి తెలియజేశారు,వారి సమస్య తెలుసుకుని ఆ రైతులతో కలిసి సుద్దరేవుల కట్టు వాగును సందర్శించి,ఆ రైతుల సమస్యను అడగగా సుద్దారేవుల కట్టు వాగుపైన వంతెన నిర్మాణం లేక పాపయ్య పేట గ్రామం మరియు ఆ చుట్టూ 5 గ్రామా పంచాయితీల రైతులు సుద్దరేవుల కట్టు వాగు దాటి వ్యవసాయ పనులను చేసుకోవాలి వారి యొక్క వ్యవసాయ భూములు అన్ని సుమారు 600 ఎకరాలు వాగుకు అవతలి వైపు ఉన్నాయి,ఇక్కడ వంతెన నిర్మాణం లేక పోవడంతో పొలం పనుల కోసం వాగు దాటే క్రమంలో మృత్యువాత పడటం జరిగింది,అయినా అప్పటి పాలకులు స్పందించలేదు,ఇప్పటి పాలకులు కూడా పట్టించుకోలేదు అని రైతులు చెప్పడంతో వెంటనే ఆ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వెంటనే అక్కడ వంతెన నిర్మాణం చెయ్యాలని కోరారు వంతెన నిర్మాణం లేక ఆ రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని వెంటనే అక్కడ వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.



## ఇంటింటికి వైద్య సర్వే

**- బొల్లారంలో వైద్య శిబిరం**

**వాజేడు, జులై 14, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని మొరుమూరు గ్రామపంచాయతీ పరిధిలోగల బొల్లారం గ్రామంలో ప్రగల్లపల్లి పల్లె దవాఖాన వైద్యాధికారి జ్ఞానస ఆధ్వర్యంలో ఇంటింటికి వైద్య సర్వే నిర్వహించి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. జ్వరం ఉన్నవారికి రక్తపూత నమూనాలను సేకరించి ఆర్డిటి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. గ్రామంలో ఒక్కరికి మలేరియా నిర్ధారణ కావడంతో వాజేడు పీహెచ్ సి వైద్యాధికారి కొమరం మహేందర్ మలేరియా పాజిటివ్ ఉన్న రోగి ఇంటికి చేరుకొని రోగిని పరీక్షించి నిల్వ ఉన్న నీటిని పారబోయించి, పరిసరాలలోని మురికిగుంటలో తిమోపాస్ మందును చల్లించారు. అనంతరం వైద్య శిబిరంలో 42 మందికి వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. రక్తపోటు(బీపి) ఉన్న 14 మందికి నెలసరి మందులను అందజేశారు. ఈ నెలలో కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భవతిని పరీక్షించి కాన్పు సమయంలో జాగ్రత్తగా ఉండాలని, వైద్య పరంగా ఏమైనా సమస్య ఉంటే ఆశా కార్యకర్తకు తెలపాలని, సమయానికి ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం వైద్యాధికారి కొమరం మహేందర్ మాట్లాడుతూ గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినాలని, దోమతెరలను తప్పకుండా వాడాలని గ్రామస్తులకు తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది దోమ లార్వాను గుర్తించి తొట్లలోని నీటిని పారబోయాలని, నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని, గ్రామంలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## కాఫేడ్ సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు పలకలు పంపిణీ

**వాజేడు, జూలై 14, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోగల ములకనపల్లి, శ్రీరాంనగర్ గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాల పిల్లలకు కాఫేడ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు ఆదేశాల మేరకు కాఫేడ్ సంస్థ వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్ ఆధ్వర్యంలో పిల్లలకు పలకలను, బలపాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాఫేడ్ సంస్థ యానిమేటర్ పొడెం స్వరూప, అంగన్వాడి టీచర్ కోడె ప్రమీల, పిల్లలు, తదితరులు, పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా కలెక్టరేట్‌జులై 14 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి , హౌసింగ్ పీడీ గణపతిలు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు.స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజా వాణిలో మొత్తం 150 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 58, పిడి హౌసింగ్ 25, జి డబ్ల్యూ ఎం సి 13 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 54 స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో



పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిబిసిడివో పుష్పలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీఓ కార్యాలయాన్ని ప్రారంభం చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**మహాముత్తారం,జూలై 14. ప్రజాజ్యోతిః** రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభా వ్యవహారాలు శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మహా ముత్తారం మండలంలోపలుఅభివృద్ధికార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ. 1.20 కోటి వ్యయంతో నూతనంగా నిర్మించిన ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని,అలాగే 73.50 లక్షలతో నిర్మించిన సహకార గోదాము, కార్యాలయ నూతన భవనాన్ని మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు.ఈసందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో రూపొందిన ఈభవనాలు మండల పరిపాలనకు, వ్యవసాయ సహకార సేవలకి ఎంతో ఉపయోగకరంగా నిలవనున్నాయని తెలిపారు.అంతకు ముందు అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణపరిరక్షణకుప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.అనంతరం మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని పరిశీలించారు.మహిళలకుటైలరింగ్‌లోమెలకువలునేర్పేందుకుఅనుభవజ్ఞులతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాలలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తహసీల్దార్ శ్రీనివాసులు,ఎంపిడిఓ శ్రీనివాస రావు, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ శాఖ ఏడీఏ బాబు, పిఏసీఎస్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, సిఈఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సులభ పద్ధతిలో విద్యార్థులకు గణిత బోధనలు

**శాయంపేట జూలై 14 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గణిత శాస్త్ర బోధనను సులభంగా నేర్చుకోవడానికి మండలంలోని పెద్దకొడపాక ప్రభుత్వ పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సారయ్య నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా విద్యాశాఖ



అధికారి ఆదేశాల మేరకు సోమవారం పాఠశాల యందు ప్రాథమికోన్నత స్థాయి గణిత ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి నడికూడ శాయంపేట, పరకాల మండలాల నుండి గణిత ఉపాధ్యాయులు హాజరై సులభంగా గణిత బోధన విద్యార్థులకు చేరువయ్యేలా ఏ విధంగా చేయాలి,గత నెలలో నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ ఆధారంగా విద్యార్థుల స్థాయిలను అనుసరించి బోధన చేపట్టాలి, చర్చించామన్నారు. నిజజీవితంలో గణిత భావనల ఉపయోగము, ఉపాధ్యాయులు తరగతి గది బోధనలో భాగంగా అనుసరించిన వ్యూహాలు నిర్వహించాల్సిన టీచింగ్ డైరీ, ఇయర్ ప్లాన్ యూనిట్ ప్లాన్ పీరియడ్ ప్లాన్ బోధనలో సాంకేతిక పరిజ్ఞాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలో కూడా చర్చించడం జరిగిందన్నారు. గణిత భావనలను విద్యార్థులకు సులువుగా పరిచయం చేయాలని, ప్రతి ఒక విద్యార్థి గణితాన్ని తన దైనందిన జీవితంలో అతి సులువుగా ఉపయోగించుకునేలా ఉపాధ్యాయులు విద్యార్థులనుతయారుచేసేలా ఈ సమావేశంలో చర్చించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 28 మంది గణిత ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ లైన రఘు, రజినీకాంత్ ఉదయ్ సిఆర్పి వంశీ పాల్గొన్నారు.

# రైతు నాయకుడు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు జన్మదిన వేడుకలు

**రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్**

**ఎల్కతుర్తి జులై 14 (ప్రజా జ్యోతి):** రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు జన్మదిన వేడుకలను ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఇంగే భాస్కర్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో ఘనంగా



నిర్వహించారు. కిషన్ రావుకు శాలువతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఇంగే భాస్కర్, ఉపాధ్యక్షుడు చౌల రామారావు, నడికూడ మండల అధ్యక్షుడు వంకే రాజు, సురబు బాపూరావు, బాసిని బాబురావు, మోడే మోహన్ రావు, నాగుర్ల రాజవీరు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక వేలంపాటను సద్వినియోగం చేసుకోగలరు

**చిట్యాల( ప్రజా జ్యోతి) జూలై 14:** మండలంలోని కాల్వ పెల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఆయా గ్రామాల ఇసుక 880 క్యూబిక్ మీటర్ల డంపులకు గాను నేటి సాయంత్రం 4 గంటలకు తాసిల్దార్ కార్యాలయం నందు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ ఇమామ్ బాబా తెలిపారు. ఆసక్తి గలవారు 2వేల రూపాయల నగదు చెల్లించిన రసీదుతో వేలంపాటలో పాల్గొనగలరని అన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**చిట్యాల ( ప్రజా జ్యోతి ) జూలై 14:** మండల కేంద్రానికి చెందిన కనకం తిరుపతి మరణించగా తోటి మిత్రులు దిగ్భ్రాంతికి గురై మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరచి 23 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కావటం రాజు ఆరెపల్లి రాజకుమార్ బుర్ర వెంకటేష్ గౌడ్ కనుమరుగుల శంకర్ జన నరేష్ ఏకు కిషన్ మైదం మహేష్ చింతల రాజేందర్ కుమ్మరి రాజు కొర్రి కుమార్ బొచ్చు రాజు మాస్ కుమార్ పుల్ల శైలేందర్ కొయ్యడ రాజు పింగిలి శ్రీకాంత్ లో పాల్గొన్నారు.



# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**ప్రజాజ్యోతి -మొగుళ్ళ పల్లి (జూలై 14):** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను సోమవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మొగుళ్ళ పల్లి గ్రామ శివారులోని పెద్ద వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇతరప్రాంతాలకుఇసుకను తరలిస్తున్నారు.సమాచారం మేరకు పోలీసులు చింతలపల్లె గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.పోతుగళ్లు గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు తిప్పనవేని కిరణ్ కుమార్,ఓరుగంటి సమ్మయ్య, పాత ఇస్సి పేట గ్రామానికి చెందిన బొచ్చు సురేష్ లపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.



# ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మ దహనం

**శాయంపేట జూలై 14 ప్రజా జ్యోతి :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ కార్యాలయం పై ఆదివారం జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దిష్టిబొమ్మను తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు తీన్మార్ జయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తీన్మార్ మల్లన్న ఇటీవల బీసీల కోసం ఒక కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ ప్రకటనను తట్టుకోలేని కల్వకుంట్ల కవిత బీసీ ముసుగులో మళ్ళీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఎమ్మెల్సీ కార్యాలయంపై దాడులకు పాల్పడిన ఘటనను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజల్లో మద్దతు కోల్పోయిన వారు ఇప్పుడు భౌతిక దాడులకే దిగుతున్నారని వాపోయారు. దాడులకు ప్రతిదాడులు జరుగుతాయని మళ్లీ దొరల పాలన నడుస్తుందనే సంకేతంగా, ముందుగానే మల్లన్న మీద మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేశారని ఇదంతా ఒక కుట్ర అని వాపోయారు. కల్వకుంట్ల కవితను ఏ 1 గుర్తించి, జాగృతి కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అజిత్ కుమార్,తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ కొమురయ్య, రవి, శంకర్,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ హై స్కూల్ మాక్ ఎలక్షన్స్

**- స్కూల్ కరస్పాండెంట్ పుష్కరి కార్తీక్ రావు**

**ఎల్కతుర్తి జులై 14 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ హై స్కూల్ నందు మాక్ ఎలక్షన్స్ కార్యక్రమం శనివారం రోజు నిర్వహించి స్కూల్ కరస్పాండెంట్ పుష్కరి కార్తీక్ రావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఈ మాక్ ఎలక్షన్స్ ద్వారా లీడర్షిప్ క్వాలిటీస్ గురించి పూర్తి అవగాహన కల్పిస్తూ ఎలక్షన్స్ ఎలా జరుగుతాయి సంపూర్ణ అవగాహన కల్పించే విధంగా మాక్ ఎలక్షన్స్ నిర్వహించామని ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని ఎలక్షన్స్ అంటే ఎన్నికల ప్రక్రియను అనుకరించే ఒక రకమైన శిక్షణ లేదా డ్రిల్, దీనిలో నిజమైన ఎన్నికల్లో ఓటు వేసే విధానాన్ని అభ్యసిస్తారు. దీని ద్వారా ఓటర్లు ఓటింగ్ ప్రక్రియ ఎన్నికల నియమాలు నిబంధనల గురించి తెలుసుకుంటారు, మాక్ ఎలక్షన్స్ నిజమైన ఎన్నికల వాతావరణాన్ని అనుకరిస్తూ నిర్వహించే ఒక శిక్షణ కార్యక్రమం. ఇందులో భాగంగా, ఓటర్లు తమ ఓటు హక్కును ఈ ప్రక్రియ ద్వారా ఎన్నికల ప్రాముఖ్యతను, ఓటింగ్ ప్రక్రియను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది అని విద్యార్థిని విద్యార్థులకు



వివరించారు అందరు కూడా ఇందులో పాల్గొని వారి ఓటు హక్కు వినియోగించుకుని ఎస్ పి ఎల్ గా శశివర్ధన్ ఏఎస్పిఎల్ గా కారుణ్య సేతును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పుష్కరి కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి, సరిత,మమత, కవిత, శ్వేత, అనూష, రాజేశ్వరి, లావణ్య, సురేష్ పాల్గొన్నారు.

# డా. ప్రత్యూష మృతికి కారణమైన నలుగురిపై కేసు నమోదు

**హసన్ పర్తి,జూలై-14,(ప్రజా జ్యోతి):** తంజావూరు పద్మావతి ఫిర్యాదు మేరకు డా. అల్లాడి సృజన్ కార్డియాలజిస్ట్, అల్లాడి మధుసూదన్, అల్లాడి పుణ్యవతి బానోతు శృతి లపై కేసు నమోదు చేసినట్లు హసన్ పర్తి ఎస్ హెచ్ ఓ తెలిపారు. ఫిర్యాది తెలిపిన వివరాల ప్రకారం పద్మావతి కుమార్తె డా. ప్రత్యూష (35) డెంటిస్ట్ గా ప్రైవేట్ హాస్పిటల్లో పనిచేస్తుండగా 2017 సంవత్సరంలో డా.అల్లాడి సృజన్ కార్డియాలజిస్ట్ కు ఇచ్చి పెళ్లి సమయంలో 30 తులాల బంగారం, ఒక కారు,30 లక్షల రూపాయల నగదు కానుకలుగా ఇచ్చి పెళ్లి చేయగా వారికి ఇద్దరు పాపలు ఒక పాప పేరు జానుషా సృజన్ (07) , చిన్న పాప పేరు జెస్వికాస్ సృజన్,( 07 నెలలు), ఇద్దరు పాపలు జన్మించినారు. గత 9 నెలల నుండి డాక్టర్ సృజన్ సోషల్ మీడియా ద్వారా పరిచయమైన బానోత్ శృతితో చనువుగా ఉంటూ ఇల్లీగల్ అఫైర్ పెట్టుకొని తన భార్యను



శారీరకంగా మానసికంగా,వేధించే వాడు. ఇల్లీగల్ అఫైర్ గురించి డాక్టర్ ప్రత్యూష అడిగినప్పుడు కొట్టి హింసించడం జరిగింది. డాక్టర్ ప్రత్యూష తన అత్త,మామలు అయిన మధుసూదన్, పుణ్యవతిలకు చెప్పగా వారు కూడా వారి కొడుకును మందలించకపోగా వారి కొడుకును సమర్థించి ప్రత్యుషను నానా రకాలుగా బాధించినారు. తన భర్తతోనే ఇల్లీగల్ అఫైర్ ఉన్న శృతి కూడా ప్రత్యూష కు ఫోన్ చేసి బెదిరించినదని ఈ విషయాలు అన్నింటి కారణంగా తన కూతురు డాక్టర్ ప్రత్యూష తన గదిలో ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని చనిపోయినదని తన బిడ్డ చావుకు కారణమైన పై నలుగురు వ్యక్తులపై చట్టరీత్యా చర్య తీసుకోగలరనే ఫిర్యాదు మేరకు పై నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ హెచ్ ఓ తెలిపారు.

# చెరువులోకి చేప చేరేనా?

**- వర్షాకాలం ప్రారంభమైనా మొదలు కాని టెండరు ప్రక్రియ**

**- ఉపాధిపై ప్రభావం పడుతుందని మత్స్యకారుల ఆందోళన**

**వరంగల్ జూలై 14:** మత్స్యకారుల ఉపాధి అవకాశాలు మెరుగుపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణీకి శ్రీకారం చుట్టింది. దీంతో కొన్నేళ్లుగా ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తూ వచ్చింది. కానీ ఈ ఏడాది ఉచిత చేప పిల్లల పంపిణీపై ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో మత్స్యకారులు ఆందోళనకు గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలో మత్స్య కార్మిక సంఘాలు 72 ఉన్నాయి. ఇందులో 2,900 మంది సభ్యులు ఉన్నారు. జిల్లాలో చేపపిల్లలను పంపిణీ చేసేందుకు అనుకూలంగా 280 చెరువులు, ప్రాజెక్టులు ఉన్నాయి. ఏప్రిల్, మే నెలలోనే టెండర్లు పూర్తి చేసి వర్షాలు కురియగానే ఆగస్టు మొదటి వారంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాల్సి ఉంది. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో జిల్లా అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఈ ఏడాది ఎలాంటి హడావుడి కనిపించడం లేదు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోవడంతో అధికారులు ఆసక్తి చూపించడంలేదు. వేసవిలోనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి క్షేత్రస్థాయిలో చేపల సీడ్ చెరువులను పరిశీలించి ఆ తర్వాత అర్హులైన వారికి టెండర్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటివరకు ఇలాంటి చర్యలేవి చేపట్టకపోవడంతో ఈ సారి చేప పిల్లల పంపిణీ ఉంటుందో? లేదో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతేడాది ఈ పథకం కొనసాగింపు విషయంలో ఆలస్యంగా నిర్ణయం తీసుకుంది. జిల్లాలోని చెరువుల్లో, ప్రాజెక్టుల్లో 72.93 లక్షల చేపపిల్లల విడుదల చేసేందుకు లక్ష్యం నిర్దేశించారు. కానీ టెండర్ ప్రక్రియ ఆలస్యంగా జరగడంతో కేవలం 47.39 లక్షల చేప పిల్లలను మాత్రమే విడుదల చేశారు. గతేడాది సరఫరా చేసిన చేప పిల్లలకు సంబంధించిన బిల్లులు కూడా మంజూరు కాలేదని అధికారులు చెబుతున్నారు. చేప పిల్లల పంపిణీకి నిధుల కొరతతో పాటు వర్షాభావ పరిస్థితులు కూడా కొంత ఇబ్బందికరంగా మారాయి. ఈసారి ఉచిత చేపపిల్లల పంపిణీని చేపట్టకుంటే మత్స్య కార్మికుల ఉపాధిపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం టెండర్లు పిలిచి లక్ష్యం మేరకు చేప పిల్లలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని మత్స్య కార్మికులు కోరుతున్నారు. చేప పిల్లలను సీజన్ ప్రారంభంలో చెరువుల్లో వదిలితే ఎనిమిది, తొమ్మిది నెలల్లో చేపలు పెరిగి ఆశించిన దిగుబడి లభిస్తుంది. కానీ అదును దాటాక చేప పిల్లలను పోసినా ఉపయోగం ఉండదు. ఆలస్యమైతే చేపలు ఎదగపోవడంతో పాటు దిగుబడి తగ్గుతుంది.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**గణపురం ప్రజాజ్యోతి జూలై 14**

సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు నియోజకవర్గంలోని గణపురం మండలంలో పర్యటించారు. రూ.52 లక్షలతో వివిధ గ్రామాలల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా ధర్మారావుపేట గ్రామంలో ఎమ్మెల్యే యంజీఎన్ ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో గ్రామంలోని శివాలయం ప్రహరీ గోడ నిర్మాణ పనులు పూర్తి చేయగా, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం బసవరాజుపల్లి గ్రామంలో యంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు, రూ.12 లక్షలతో నూతన అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అగ్రామంలో, గొల్లపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో పంచాయతీరాజ్ రోడ్డు నుండి పోచమ్మ ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గంలో అన్ని గ్రామాల సమగ్రాభివృద్దే తన ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేసి, రాష్ట్రంలోనే భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# మండలంలో కలకలం రేపిన మావోయిస్టు వ్యతిరేక కరపత్రాలు



**వెంకటాపురం,జూలై 14 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పలు గ్రామాల రహదారులపై సోమవారం మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు వెలిశాయి.మావోయిస్టు ఆత్మ పరిరక్షణ ప్రజా ఫ్రంట్ తెలంగాణ పేరిట విడుదలైన ఈ లేఖలో మావోయిస్టులను ఉద్దేశిస్తూ..సిద్ధాంతం కోసం అడవి బాట పట్టిన అన్నల్లారా,అక్కల్లారా! మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యునికి ఆశా కిరణం అయ్యిందా? ప్రజాదరణ కోల్పోయిన మీ ఉద్యమ బాట ఇప్పుడు మోడువారిన భూమిలా మారిపోయింది.అంటూ విమర్శలు చేయడం జరిగింది.మావోయిస్టు అగ్ర నాయకుల్లారా ఇకనైనా మీ కాలం చెల్లిన సిద్ధాంతాన్ని వదిలి కాలానుగుణంగా మారిన ప్రజల జీవన విధానంలో భాగస్వాములవ్వండి.అడవిని విడిచి ప్రజల్లోకి రండి.ప్రజాస్వామ్య గొంతుక కండి.ఆయుధాలు మనకొద్దు-ప్రజామోద మార్గమే ముద్దు.మీ మేధస్సును ప్రజల అభివృద్ధికి వినియోగించండి అంటూ ఈ కరపత్రాలు వెలసిన కారణంగా స్థానికంగా కలకలం రేపాయి.